ANDHRA BHOOMI ... Grams: "BHOOMI"
SECUNDERABAD, ANDHRA PRADESH Phone: Editorial—72127 Office—Three Lines—72126 Redg. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD 112418

ఆంధ్రభూమి చందారేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	4-10	4-75	5-35
మూడు నెలలకు	12-25	14-00	16-00
ఆరు నెలలకు	24-00	27-50	31-50
సంవత్సరానికి	47-00	54-00	62-00

విపరాలకు సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం ప్ర)

సున్నితము, కష్టంలేని సర్వీసుకు
గణేష్
రోలింగ్ షట్టర్లు
తయారు చేయువారు:
గణేష్ రోలింగ్ షట్టర్స్
మరియు ఇంజనీరింగ్ వర్క్స్
నం. 1-8-1024 కవాడిగూడ, సికింద్రాబాద్ ఫోన్: 77767

సంపుటి 11 : సంచిక 277 * సికిందరాబాద్ 15—7—1971 గురువారం * 6 పేజీలు : 13 పైసలు

కమ్యూనిస్టుపార్టీ మద్దతు ఉపసంహరణతో బీహార్ ప్రభుత్వానికి గడ్డుపరిస్థితి

రాజీసాధనకు కృషిజరుపగలమని ముఖ్యమంత్రి భోలాపాస్వాన్ ప్రకటన

ఇప్పటికీ మెజారిటీ మాత్రం ఉన్నదని వివరణ

పాట్నా, జూలై 14 (యు ఎన్. ఐ; పి టి ఐ.)

అధికారంలోకల ప్రొగ్రెసివ్ విధాయక దళానికు మద్దతును ఉపసంహరించుకుంటున్నట్టు మితవాది కమ్యూనిస్టు పార్టీ నేడు ప్రకటించడంతో భోలాపాస్వాన్ శాస్త్రి నాయకత్వానికల బీహారి మంత్రి వర్గం తీవ్రమైన సంక్షుభిత స్థితిలో చిక్కుకున్నది.

భారత సేవక్ సమాజ్ సభ్యులను దుర్వినియోగపరచినట్టు కేంద్ర విదేశీ వాణిజ్య శాఖ మాజీ మంత్రి ఎల్ ఎన్ మిశ్రా, బీహారి మాజీ మంత్రి లహాన్ చౌధరిపై వచ్చిన ఆరోపణల దర్యాప్తునకు నియమించిన దత్తా కమిషన్‌ను రద్దుచేస్తూ భోలాపాస్వాన్ మంత్రివర్గం ఉత్తర్వు చేయడంతో మితవాది కమ్యూనిస్ట్ పార్టీ ఆ నిర్ణయం గైకొన్నది

గతడిసెంబరులో కర్పూరీఠాకూరి నాయకత్వానికల మంత్రి వర్గం నియమించిన ఆ దత్తా కమిషన్‌ను రద్దుచేసే విషయంపై తనిసిం నమన్వయసమితితోసంప్రదించనైనా సంప్రదించకుండా భోలాపాస్వాన్ ప్రభుత్వం ఆ ఉత్తర్వు చేసినదనీ, అందుకే ఇక పిద్దతు ఉపసంహరించుకోవాలని నిర్ణయించారనీ మితవాది కమ్యూనిస్టు శాఖకార్యదర్శి పార్టీ నాయకుడు శ్రీ సునీల్ ముఖర్జీ చెప్పారు.

ఆ దళిత మితవాది కమ్యూనిస్ట్ పార్టీ కూడా బాగస్వామిగా ఉన్నది. ప్రధాన సభలో ఆ పార్టీ సభ్యులు మొత్తం 27 మంది ఉన్నారు

మితవాద కమ్యూనిస్టుపార్టీ తన మద్దతును ఉపసంహరించుకున్నా ప్రస్తుతం 211 మంది సభ్యులకల విధానసభలో తమకు మెజారిటీ ఉన్నదనీ, కాబట్టి తమ ప్రభుత్వం కూలిపోయే ప్రసక్తి లేదనీ ముఖ్యమంత్రి భోలాపాస్వాన్ శాస్త్రి చెప్పారు

దత్తా కమిషన్ విషయంలో మితవాద కమ్యూనిస్టుపార్టీతో వచ్చిన విభేదాలను పరిష్కరించుకోవడానికి కృషి చేయగలమనీ, ఆ పార్టీ తన నిర్ణయాన్ని మార్చుకోగలదని ఆశిస్తున్నామనీ ఆయన చెప్పారు

ఒకవేళ మితవాద కమ్యూనిస్టుపార్టీ తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే తమకు మెజారిటీ ఉన్నదనీ ఆయన చెప్పారు. ప్రధాన విధాయక దళంలో అధికారికంగా చేరనప్పటికీ పలువురు సభ్యులు తమ ప్రభుత్వాన్ని బలపరచనున్నారని ఆయన చెప్పారు

కేవలం దురుద్దేశంతోనే ఆ కమిషన్‌ను ఏర్పాటుచేసినట్టు ప్రాథమిక పరిశీలనలో వెల్లడైనదనీ, ఏదో ఆధారములేకుండానే కర్పూరీఠాకూరి ప్రభుత్వం ఆ కమిషన్‌ను నియమించినట్టు తేలినదనీ అందుకే రద్దుచేశామనీ ప్రస్తుత సమాచారశాఖ మంత్రి శ్రీ లలితేశ్వర్ ప్రసాదీ సోమవారం వివరించారు

రాష్ట్రపతిపాలనను వ్యతిరేకించేవారు తమను బలపరచగలరని ఆయన చెప్పారు. మితవాది కమ్యూనిస్టుపార్టీ నిర్ణయం మారకున్నా తమను 167 మంది సభ్యులు బలపరిచగలరని ఆయన చెప్పారు. ఆ సంఖ్యను ఈ కింది విధంగా ఆయన చూపారు అధికార కాంగ్రెస్-121, వి ఎస్ పి-2, సోషలిస్టులు-6, బి కె డి-2, హుల్ ఝార్ఖండ్ పార్టీ-6, ఝార్ఖండ్-11, ఇండిపెండెంటు-10

రాజకీయాలేమీలేవు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 14

ఎన్ ఎస్ పి నాయకుడు రాజనారాయణకు రాజకీయాలే మీలేవు. ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో విలేకరులు ఏ రాజకీయ సన్యాసం గురించి తప్పువలసిందని కోరగా ఆయనిలా నిర్వచించారు

సన్యాసి అంటే రాజకీయపరమైన రాజకీయ; దీర్ఘకాలికి మతపరమైన సన్యాసం తాను గృహ వివరాల నుండి ఎప్పుడో సన్యాసం పుచ్చుకున్నానని. నిజమైన "సన్యాసి"నని అందువల్ల రాజకీయాలలో ఎక్కువగా మునిగితేలుతున్నానని ఆయన అన్నారు. రాజకీయాల నుండి సన్యాసం పుచ్చుకోలేదని ఆయన స్పష్టం చేశారు

అస్తులపై పరిమితికి త్వరలో బిలు

యు పి ముఖ్యమంత్రి ప్రకటన

లక్నో, జూలై 14 (యు ఎన్ ఐ)

ఏక కాలంలోనే గ్రామీణ పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితి విధించాలనే తమ నిర్ణయం అమలుపరిస్తున్నట్టు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి నేడు ప్రకటించారు

విధానసభ ప్రస్తుత సమావేశంలోని ఈ విషయానికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టడానికి చర్యలు గైకొంటున్నట్టు ఆయన తెలిపారు

ఈ విషయంలో మంత్రి మండలిలోని కొంత మంది సభ్యులు, ఇతర అధికారులతో ఒక ఉపసంఘాన్ని ఏర్పాటుచేసినట్టు, ఆ ఉపసంఘం తన నివేదికను త్వరలోనే అందజేస్తుందని ఆయన వివరించారు

మతోన్మాద సంస్థల నిషేధానికి అవకాశాల పరిశీలన

కేంద్ర హోంశాఖ సహాయమంత్రి రామనివాస్ మిర్దా ప్రకటన

న్యూఢిల్లీ జూలై 14 (పి టి ఐ)

మతతత్వ సంస్థలను నిషేధించే విషయంలో చట్టరీత్యాగల అవకాశాలను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి శ్రీ రామనివాస్ మిర్దా నేడు లోక్‌సభలో తెలిపారు

మతతత్వ కార్యకలాపాలను గూర్చి ప్రత్యేకంగా కేర్కొనేటట్లు ఏలాగ మంచి చర్యలు తీసుకోవాలని అనుకుంటున్నామని ఆయన అన్నారు

శ్రీయుతులు ఎస్ లస్కర్, శ్రీ పి గంగాదేవ్‌ల అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ మిర్దా ఈ వివరాలు చెప్పారు

మత కలహాలను అణచివేయటానికై ప్రత్యేక సన్నాహాన్ని ఏర్పాటుచేసారా అని శ్రీ గంగాదేవ్ అడిగగా అటువంటి అవకాశంలేదని రాష్ట్రాలలో శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యత రాష్ట్రప్రభుత్వాలదేనని అన్నారు

శ్రీ విశ్వనారాయణ్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మతతత్వ సంస్థలను నిషేధించటానికి కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక విధానమేదైనా ఏర్పాటుచేసారా అని అడిగగా హోంశాఖలో ఒక ప్రకటించగల పూర్తిగా మతతత్వ సమస్యను గురించిన సమాధానాన్నే సేకరిస్తున్నదని సంబంధపరిశీలకులు ఈ విషయంలో ముందుగా పత్రికలలోకనుగొన అవకాశాలనుగూర్చి సూచించగలుతుందని సంబంధిత వారి నివేదికలను రాష్ట్రప్రభుత్వాలకు అందజేయటం జరుగుతున్నదనీ, పత్రికలలోలాగ ఎప్పుడు చెలరేగే అవకాశంవున్నా అదిని అదుపులో పెట్టగలిగే ప్రభుత్వయంత్రాంగం సిద్ధంగానే ఉన్నదనీ ఆయన అన్నారు

శ్రీ లస్కర్ అడిగినప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ మిర్దా ఇలా చెప్పారు

దానపినా మొదలైనవాటిని అణచివేయటంలో రాష్ట్ర ప్రభుత్వాల సహకారం నూటికి నూరుశాతం తప్పనిసరిగా ఉపయోగపడవచ్చునని మామూలు పరిస్థితులలో శాంతి భద్రతల సమస్య విషయాలలో తప్పనిసరి అయితేకాని పోలీసులు ప్రమేయం కలిగి ఉపయోగించరాదని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలకు సలహా ఇచ్చినట్టు శ్రీ మిర్దా చెప్పుకొన్నారు

ఇదివిషయంలో ప్రభుత్వ విధానంలో ఎలాంటిమార్పూ లేదనీ పాయిన్ప ప్రకటించాయా? అనగావారాన్నా, శాంతిభద్రతల ప్రభుత్వ విధానంలోని కొన్ని అంశాలను సరిగా అర్థం చేసుకోనలేక పరిణామ కోరాయనీ కేంద్రం అభిప్రాయపడిన వారికి అందజేసింది. వస్తువులలో ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలమధ్య, కేంద్రం పాయిన్ప లేదనీ శ్రీ మిర్దా అన్నారు

బంగాదేశ్ శరణార్థులుగా భారతదేశం చేరుకున్న 90 లక్షల 40 మంది మనుషులు పాకిస్తాన్ ప్రాంతమైన అవరణలో నివాసం ఏర్పాటుపొందిన మతకలహాలు రేచ్చగొట్టాలని యత్నిస్తున్నారనే విషయం ప్రభుత్వానికి తెలుసునా అని శ్రీ ఎస్ ఎమ్ బెనర్జీ అడిగారు ఈ ప్రశ్నకు సమాధానమిస్తూ ఇటువంటి సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవలసి వస్తుందని మంత్రి శ్రీ మిర్దా జవాబు చెప్పారు

దేశంలోనానాటికి పెరిగిపోతున్న విదేశీ ప్రభావం

లోక్‌సభలో సభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ, జూలై 14 (యు ఎన్ ఐ)

దేశంలోకి విదేశీ ప్రభావం విపరీతంగా పెరుగుతున్నదనీ, ఇదివరకటి గుర్తుచేసుకోకుండా నివేదికను లోక్‌సభ ముందుంచాలని ప్రభుత్వ సభ్యులు ప్రకటించే కోరిన ప్రతిపాదనలు సహాయమంత్రి శ్రీ కరణ్ సింగ్ అంగీకరించారు

ఏర్పాటుచేసిన నివేదిక ఆధారంగా ఇప్పటికే ఇదివరకటి ప్రభుత్వాలు తీసుకున్న చర్యలు ఇప్పటికే అమలుపరిచారా కాదనే విషయం ఇప్పుడు చర్చించడం కుదరదని ఆయన అన్నారు

ఇదివిషయంలో ప్రభుత్వ విధానంలో ఎలాంటిమార్పూ లేదనీ పాయిన్ప ప్రకటించాయా? అనగావారాన్నా, శాంతిభద్రతల ప్రభుత్వ విధానంలోని కొన్ని అంశాలను సరిగా అర్థం చేసుకోనలేక పరిణామ కోరాయనీ కేంద్రం అభిప్రాయపడిన వారికి అందజేసింది. వస్తువులలో ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలమధ్య, కేంద్రం పాయిన్ప లేదనీ శ్రీ మిర్దా అన్నారు

బంగాదేశ్ శరణార్థులుగా భారతదేశం చేరుకున్న 90 లక్షల 40 మంది మనుషులు పాకిస్తాన్ ప్రాంతమైన అవరణలో నివాసం ఏర్పాటుపొందిన మతకలహాలు రేచ్చగొట్టాలని యత్నిస్తున్నారనే విషయం ప్రభుత్వానికి తెలుసునా అని శ్రీ ఎస్ ఎమ్ బెనర్జీ అడిగారు ఈ ప్రశ్నకు సమాధానమిస్తూ ఇటువంటి సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవలసి వస్తుందని మంత్రి శ్రీ మిర్దా జవాబు చెప్పారు

18వ తేదీన భారత, నేపాల్ మధ్య తెరిగి చర్చలు

న్యూఢిల్లీ, జూలై 14 (యు ఎన్ ఐ)

భారత్ నేపాల్ ఏర్పాటుచేసిన ఉమ్మడి కమిటీ ఈ నెల 18వ తేదీన తెరిగి అతి త్వరలోనే చర్చలు జరపడం తిరిగి ప్రారంభించాలని నిర్ణయించాయి

ప్రాథమిక, సెకండరీ విద్యలో పరీక్షలకు ప్రభుత్వ చర్యలు

లోక్‌సభలో మంత్రి సిద్ధార్థశంకరరే ప్రకటన

న్యూఢిల్లీ జూలై 14 (యు ఎన్ ఐ)

ప్రాథమిక, సెకండరీ విద్యను ఉపయోగపడేటట్లు పునర్నిర్మించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని నేడు లోక్‌సభలో విద్యామంత్రి సిద్ధార్థశంకరరే తెలియచేసారు

పరీక్షల సంవత్సరంలో అమలు పరచడానికై సిద్ధం చేసిన కొన్ని అంశాల స్వల్పకాల పథకంలో ముఖ్యమంత్రి ప్రాథమిక విద్యను ఉచితంగా పొందేటట్లు చేయడమనేది విద్యామంత్రి వివరించారు

ఈ మంత్రిత్వశాఖ జరిపే సమీక్షపై జరిగిన చర్చకు విద్యామంత్రి సమాధానమిస్తూ ఆయన పై విధంగా చెప్పారు పంతొమ్మిదవ శతాబ్దంలో విద్యాశాఖ ఏర్పడినప్పటి నుండి ఆమోదించినదే

సెకండరీ విద్యను పునర్నిర్మించడం కేంద్ర ప్రభుత్వం తీర్థకాల పథకంలో భాగమనీ దీనిని వచ్చే సంవత్సరము నుండి చేపట్టగలరని సిద్ధార్థశంకరరే అన్నారు

పునర్నిర్మాణ ప్రణాళికలో భాగంగా పెడ్యూల్డు కులాలు తరగతుల విద్యార్థులకు ప్రత్యేకించి తగిన విద్యా సౌకర్యాలు కల్పించడానికి ఎక్కువ శ్రద్ధ తీసుకుంటారనీ, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచిత విద్య ఇవ్వడానికై పబ్లిక్ పాఠశాలలలో రిజర్వుచేసే 15 శాతం స్థానాలలో కొంత భాగం పెడ్యూల్డు కులాలు తరగతుల విద్యార్థులకు ప్రత్యేకించుతారని ఈ విద్యార్థులకు మంచి పాఠశాలలో సీటు లభించడానికి ప్రభుత్వం తోడ్పడగలదని సిద్ధార్థశంకరరే అన్నారు

పట్టణ ప్రాంతాలలోని ప్రతి సెకండరీ పాఠశాలకు ఆటస్థలాన్ని సమకూర్చడానికి ప్రభుత్వం కృషిచేస్తుందనికూడా విద్యామంత్రి తెలిపారు.

ప్రాథమిక సెకండరీ విద్యాసాయిలో మార్పులను ప్రవేశపెట్టే సమితిని దీర్ఘకాల పథకం రచనకు సభ్యులబృందాన్ని ప్రభుత్వం నియమించినదని ప్రాథమిక విద్యను నిరాటంకమైన నిర్బంధమైనదిగా చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలను సిద్ధం చేయడం ఉన్నదనీ అయితే పేదరికాన్ని పెంచడానికి విద్య వల్ల అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన వివరించారు

ప్రాథమిక విద్య ఏయే అంశాలు విద్యా వ్యాప్తికి కొత్తగా పాటించవలసిన వారిని విషయం గుర్తుకొచ్చే విషయంలో ప్రభుత్వం పరిశీలన్ని నిర్దేశించేస్తున్నదనీ, ప్రతి పదిమంది రెండు సంవత్సరాల పనిచేసిన తరువాత వారికి ఉద్యోగాల ఇవ్వడంలో ప్రభుత్వం ప్రాధాన్యాన్ని చూపగలదనీ అన్నారు

పెడ్యూల్డు కులాలు తరగతులవారికి విద్యా విషయంలో రిజర్వేషన్ సౌకర్యాలను కొత్తగా పొందుపరచాలన్న సిఫారసులను వారి పరిశీలనలో నూచించిన కేంద్ర విద్యామంత్రి ఆమోదించారు కేంద్ర ప్రభుత్వం లూ ప్రతిపాదనను పరిశీలించగలదని అన్నారు

రాజకీయ సన్యాసి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 14

ఎన్ ఎస్ పి నాయకుడు రాజనారాయణకు రాజకీయాలే మీలేవు. ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో విలేకరులు ఏ రాజకీయ సన్యాసం గురించి తప్పువలసిందని కోరగా ఆయనిలా నిర్వచించారు

సన్యాసి అంటే రాజకీయపరమైన రాజకీయ; దీర్ఘకాలికి మతపరమైన సన్యాసం తాను గృహ వివరాల నుండి ఎప్పుడో సన్యాసం పుచ్చుకున్నానని. నిజమైన "సన్యాసి"నని అందువల్ల రాజకీయాలలో ఎక్కువగా మునిగితేలుతున్నానని ఆయన అన్నారు. రాజకీయాల నుండి సన్యాసం పుచ్చుకోలేదని ఆయన స్పష్టం చేశారు

బంగ్లాదేశ్‌పై సమితి జోక్యానికై యం. పి. విజ్ఞప్తి

న్యూఢిల్లీ జూలై 14 (పి టి ఐ)

భారత పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం సంభవించకుండా నివారించే సమితిని బంగ్లాదేశ్ విషయంలో వెంటనే జోక్యం చేసుకోవాలని కోరుతూ ఒక్కరాజ్యసమితి విధాన కార్యదర్శి ఉథంట్‌కు న్యూఢిల్లీ పార్లమెంటు సభ్యులు ఒక తీర్మానం పంపారు

సమితి తనకు సత్వరం చర్యలు గైకొనవలసిందిగా న్యూఢిల్లీలోని ప్రతినిధి కార్యాలయం ద్వారా నిరాహార దీక్ష జరపగలమని ఆ సభ్యులు హెచ్చరించారు

వాతావరణం సరిగా లేనందున నికోబార్‌కు కొరియన్ పడవలరాక

లోక్ సభలో కె. సి పంత్ వివరణ

న్యూఢిల్లీ జూలై 14 (యు ఎన్ ఐ)

గత మే నెలలో నికోబార్ దీవి తీర ప్రాంతంలోని భారతీయ జలాలకి వచ్చిన దక్షిణ కొరియాకు చెందినపడవల పట్ల పడవలవారు ఎలాంటి ఆదాంతరాయ సంఘటనలకు తలపడలేదని పోలీసు దర్యాప్తువల్ల రూఢిఅయినదని హోమ్ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ కె సి పంత్ నేడు లోక్‌సభలో ప్రకటించారు

వాతావరణం సరిగా లేనందున వారు అత్యవసరపరిస్థితిలో ఆ ప్రాంతానికి వచ్చినట్లు ఆయన చెప్పారు అయితే వారు విదేశీయుల నివాసానికి సంబంధించిన చట్టం, అండమాన్ నికోబార్ దీవుల పత్యేక పరిపాలనకు సంబంధించిన చట్టాలను ఉల్లంఘించి ఎట్టి నేరం చేయలేదని పంత్ వివరించారు

నగర్‌వాలా కేసుల ప్రధానమైన సాక్షులు గల్లంతు

న్యూఢిల్లీ, జూలై 14 (పి టి ఐ)

ఢిల్లీలోని సేంట్రల్ బ్యాంక్‌నుండి 60లక్షల అపహరించడానికి యత్నించిన నేరంపై శిక్ష అనుభవిస్తున్న ఆర్ ఎస్. నగర్‌వాలా కేసు పైలట్‌లోని కొన్ని ముఖ్యమైన కాగితాలు కనుపించడంలేదు

నగరవాలా అపీలుపై యీ నెల 16వ తేదీన తదితరాలు జరుపవలసిన సెషన్స్ జడ్జి యీ పత్రాలు కనుపించక పోవడం పట్ల గట్టి ఆశ్చర్యంతరం గైకొన్నారు

నగర్‌వాలా నేరాన్ని అంగీకరినూ చేసిన ప్రకటన ఆధారంగా ఢిల్లీ మేజిస్ట్రేట్ ఆయనకు వెయ్యి రూపాయల ఖరీమానా, 4 సంవత్సరాల కఠిన శిక్ష విధించారు.

బంగ్లాదేశ్ గుర్తింపును కోరుతూ ఆగస్టు 9నుండి ఢిల్లీలో నిరాహారదీక్ష

ఎస్.ఎస్.పి. నాయకుడు రాజనారాయణ్ ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 14

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని ఏ దేశం గుర్తించకపోయినట్లయితే ఆగస్టు 9నుండి ఢిల్లీలో నిరాహార దీక్షకు పూనుకోవలసి వస్తుందనీ సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ రాజనారాయణ నేడిక్కడ ప్రకటించారు

భారత ప్రభుత్వం బంగ్లాదేశ్ ప్రజల పట్ల 'నమ్మకద్రోహం' చేసినదనీ, వారి ఉద్యమానికి వెన్నుపోటు పొడిచినదనీ నేరక్కడ ఒక ప్రతిభా గోష్ఠిలో శ్రీ రాజనారాయణ ఆరోపించారు

మన దేశంలో ఉన్నదు పెద్ద ఎత్తున పేర్పడిన శరణార్థుల సమస్యకు అతి యాహ్యాతను అమానుష నైనికి నియంత్రణతోటు మన ప్రభుత్వం చేసిన పోరమైన నేరంకూడా ఉన్నదని నేరిన సభయిలో బంగ్లాదేశ్‌ను గుర్తించినట్లయితే ఈ వారు మనకి సమస్య అంత భారీపడుతున ఎదురయ్యేదే కాదని ఆయన అన్నారు

బంగ్లాదేశ్ ప్రజలపై మార్చి 25న పాకిస్తాన్ సైనికులు దాడి పారంభించారు. మార్చి 26న పార్లమెంటు ఏకతీర్మానం చేసి వనదేశ ప్రజల సంపూర్ణ సహకారం బంగ్లాదేశ్ ప్రజలకు ఉండగలదని ప్రకటించారు. తీర్మానం చదివి మనం గుర్తించగలదని వారు ఆ చదవడం సహజం వారి ఆశలను అడియాసలు చెయ్యడంతో ఏప్రిల్ రెండవవారం నుండి శరణార్థుల ప్రవాహం ప్రారంభమైనదని ఆయన వివరించారు

బంగ్లాదేశ్‌ను గుర్తించడంలో ఒక్క నిమిషం కూడా ఆలస్యం జరగరాదని ఆయన అన్నారు ఢిల్లీలో "బంగ్లాదేశ్ కూడా న్యాయాదీ నమ్మేళన్" పేర ఒక సంస్థను నియమించినట్లు ఆయన ప్రకటించారు "ఈ సంఘం పేరును అదే నామ వాచకంగా అనువాదం చేసి పెట్టని ఆయన ప్రకటించారు కొనసాగుతూ ఈ సంఘం బంగ్లాదేశ్‌ను గుర్తించక పోతే ప్రభుత్వం ఒక పోవడం ఇబ్బందికరమైనదని ఆయన అన్నారు

పాకిస్తాన్ ప్రజలపై యుద్ధాన్ని ప్రకటించడం మనలక్ష్యంకాదు. అయినా గుర్తింపు ప్రదానం చేసినందువల్ల యుద్ధం వచ్చినా అందుకు మనం సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు

మనం అనేక దేశాలను గుర్తించాం. అయితే అయా దేశాల యుద్ధాలలో మనం భాగం పంచుకున్నామా? అమెరికా పాకిస్తానుకు ఆయుధ సహాయం చేసున్నదనీ, మన పిదే అమెరికా యుద్ధం ప్రకటించినట్లు అని శ్రీ రాజనారాయణ ప్రశ్నించారు

గుర్తింపు పాకిస్తాన్ ప్రజలలో 98శాతం మంది ముజిబ్‌కు అనుకూలంగా ఓటు వేశారు. యాహ్యాఖాన్ ప్రజాస్వామ్యాన్ని అణచివేయడానికి మన ప్రభుత్వం కూడా సహకారానికి గుర్తించినందు వల్ల ద్రోహం చేసిందని ఆయన ఆరోపించారు

మనం ముందుగా బంగ్లాదేశ్‌ను గుర్తించకుండా దేశదేశాలు వెళ్ళి వకాల్తా చెయ్యడానికి పూనుకోవడం నిరర్థక మని ఆయన అన్నారు

పాకిస్తాన్ ప్రజలపై యాహ్యా ఖాన్ సైన్యం [illegible] మంచం మూడు గుణ [illegible] సహకరించవచ్చునని ఆయన [illegible]

[illegible] ప్రతిపై బాలిని నిర్మిం
(ప్రముఖ వివేచనలో)

రామగిరి బంగారు గనుల త్రవ్వకం పని త్వరలో ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 14

అనంతపురంజిల్లా రామగిరి బంగారు గనుల త్రవ్వకంపని తిరిగి ప్రారంభిస్తారు

రామగిరి బంగారుగనుల త్రవ్వకం పనిని తిరిగి చేపట్టవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి కోరారు బంగారుగనులసంస్థను కోరినది

గతవారంలో గనులపని జరిగిన ఉన్నతస్థాయి అధికారుల సమావేశంలో యీగనులను ఏవిధంగా గుర్తుపట్టలసినదీ చర్చించారు

కోలారు బంగారుగనులసంస్థ పాలకవర్గం నడుపుతు శ్రీ కవి సుబ్రహ్మణ్యం తలాఖల్ సర్వే డిప్యూటీ డైరక్టర్ శ్రీ సి కరుణాకరన్ రాష్ట్రప్రభుత్వంలో గనుల వ్యవహారాలశాఖ డైరక్టర్ శ్రీ దీక్షితులు యీసమావేశంలో పాల్గొన్నారు

సుమారు 14 లక్షల టన్నుల ప్రాంతంలో ఉన్న యీగనులు అనేక శతాబ్దాలనుండి ప్రచారంలో ఉన్నాయి 1966 సంవత్సరం 1928వరకు జాన్‌టైలర్స్ అనే బ్రిటిష్ సంస్థ యీగనుల త్రవ్వకం పని కొనసాగించినది

1941 డిసెంబరునెలలో జలాజకలసర్వే అన్వేషణ ప్రారంభించి 1964 డిసెంబరులో ప్రారంభ త్రవ్వకం పనిని చేపట్టినది 1967నుండి రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని యీగనుల త్రవ్వకంపని చేపట్టవలసినదిగా కోరుతున్నట్టు శ్రీ దీక్షితులు నేడు విలేకరులకు చెప్పారు.

ప్రణాళికా 'వికేంద్రీకరణ'కు కమిషన్ యోచన

మద్రాస్ జూలై 14 (పి.టి.ఐ)

ఆరుదుకు బాకు స్థాయిలో కూడా ప్రణాళికా కార్యక్రమాలను రూపొందించుకొని అమలుపరచుకోగలగాలనీ అందుకోసం ప్రణాళికా 'వికేంద్రీకరణ' అవసరపరచ యోచిస్తున్నట్టు ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షుడూ కేంద్ర మంత్రి శ్రీ ధనంజయ్ శాస్త్రి నేడు ఇక్కడ చెప్పారు

కాందిశీకులకు రోజుకు కోటి ఐదులక్షల ఖర్చు

కలకత్తా జూలై 14 (పి టి ఐ)

తూర్పు పాకిస్తాన్‌లోని శరణార్థులశిబిరాలలోఉన్న బంగ్లాదేశ్ కాందిశీకులకోసం రోజుకు 1 కోటి 5 లక్షల రూపాయలు ఖర్చవుతోంది

ఇప్పటివరకు వచ్చిన శరణార్థుల మందికిపైగా కాందిశీకులలో 46లక్షల మంది వరకు ఈ శిబిరాలలో ఉన్నారు

మిగతావారు తమ బంధువుల ఇళ్ళలోను మిత్రుల ఇళ్ళలోను నివసిస్తున్నారు

శిబిరాలలో లేని కాందిశీకులకు ఏ విధంగా సహాయం చేయాలో ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కేంద్ర పునరావాసశాఖ అదనపు కార్యదర్శి శ్రీ పి. ఎస్ బూర చెప్పారు

రేపు స్పెషల్ ఆఫీసర్ వద్దకు నగర వరద బాధితుల ఊరేగింపు

హైదరాబాద్ ఆగస్టు 14

గత సంవత్సరం సెప్టెంబర్ 21న నగరంలో వచ్చిన ప్రళయ వరదలకు గురైన బాధితులకు సంవత్సరం గడిచినా అంతవరకు పునరావాస సౌకర్యం ఒనగూరలేదని సంయుక్త పోలీసు పారికార్యదర్శి శ్రీ నాయిని నరసింహారెడ్డి ప్రకటించారు

గోషామహాల్ గౌలిగూడ మంగళ్‌హాట్ మొదలగు ప్రాంతాల వరద బాధితులు ఈనెల 1న స్పెషల్ ఆఫీసర్ వద్దకి ఎస్ ఎస్ పి ఆధ్వర్యాన ఊరేగింపుగా వెళతారని, శ్రీ బద్రీవిశాల్ ఊరేగింపుకు నాయకత్వం వహిస్తారని ఆయన తెలియజేశారు

కేంద్ర ప్రభుత్వ ఫ్యాక్టరీ ఉద్యోగాలలో స్థానికులకు ప్రాధాన్యానికై ఆందోళన

విద్యార్థి కాంగ్రెస్ నిర్ణయం

హైదరాబాద్, జూలై 14 (ఎ ఎస్. ఎస్)

అంత నగరాల చుట్టూ వెలుసున్న కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలు ఫ్యాక్టరీల సంస్థలలో స్థానికులకు ఉద్యోగాలు నిరాకరించడం వట్టి నిరసనగాత్వరలో ఉద్యమం ప్రారంభించ దలచినట్టు విద్యార్థి కాంగ్రెస్ నగర శాఖ ప్రకటించింది

ప్రైవేటు పెట్టుబడిదారు వెలకొల్పుతున్న పరిశ్రమలలో కూడా స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ఇతర రాష్ట్రాల నుండి మనుష్యులను దిగుమతిచేసుకోవడం పట్ల కూడా విద్యార్థి కాంగ్రెస్ [illegible] ఆందోళన వ్యక్తం చేసే ఎంటనే ప్రభుత్వ [illegible] కోకపోతే పరిస్థితి విషమిస్తుందని ఆందోళనకారులను హెచ్చరించింది.

గోవా ముఖ్యమంత్రిపై ఆరోపణలు

ప్రధానికి మెమొరాండం అందినట్టు ప్రకటన

న్యూఢిల్లీ జూలై 14 (యు ఎన్ ఐ)

గోవా ముఖ్యమంత్రిపై ఆరోపణల దేనూ గత ఏడాది ఆగస్టు మాసంలో గోవాలోని కొంత మంది ప్రముఖులు పంపిన మెమొరాండం రాష్ట్రపతికి, ప్రధానికి అందినట్టు హోమ్ వ్యవహారాలసహాయ మంత్రి శ్రీ రామనివాస్ మిరా నేడు లోక్‌సభలో చెప్పారు

శ్రీ ఇరాస్మాదినిశ్చెర్ ప్రస్తుత కీలిత పుష్పకింగా సమాధానం చెబుతూ ఈ మెమొరాండంలో గోవా ముఖ్యమంత్రి అవినీతిపరుడు లేదనే అభిప్రాయం లేదని ఇంతవరకు తెలియజేశారని ఆయన వివరించారు

ప్రాథమిక, సెకండరీ విద్యలో పరీక్షలకు ప్రభుత్వ చర్యలు

లోక్‌సభలో మంత్రి సిద్ధార్థశంకరరే ప్రకటన

న్యూఢిల్లీ జూలై 14 (యు ఎన్ ఐ)

ప్రాథమిక, సెకండరీ విద్యను ఉపయోగపడేటట్లు పునర్నిర్మించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని నేడు లోక్‌సభలో విద్యామంత్రి సిద్ధార్థశంకరరే తెలియచేసారు

పరీక్షల సంవత్సరంలో అమలు పరచడానికై సిద్ధం చేసిన కొన్ని అంశాల స్వల్పకాల పథకంలో ముఖ్యమంత్రి ప్రాథమిక విద్యను ఉచితంగా పొందేటట్లు చేయడమనేది విద్యామంత్రి వివరించారు

ఈ మంత్రిత్వశాఖ జరిపే సమీక్షపై జరిగిన చర్చకు విద్యామంత్రి సమాధానమిస్తూ ఆయన పై విధంగా చెప్పారు పంతొమ్మిదవ శతాబ్దంలో విద్యాశాఖ ఏర్పడినప్పటి నుండి ఆమోదించినదే

సెకండరీ విద్యను పునర్నిర్మించడం కేంద్ర ప్రభుత్వం తీర్థకాల పథకంలో భాగమనీ దీనిని వచ్చే సంవ

పంచాంగం

గురువారం, జూలై 15

శ్రీ నిజ శ్రీ చాంద్రమాన విరోధికృత్‌నామ సంవత్సర ఆషాఢ కృష్ణఅష్టమి రాత్రి గం 10-11 నిముల వరకు తదుపరి నవమి రేవతి మధ్యాహ్నం గం॥ 1-35 నిల వరకు తర్వాత అశ్విని వర్జ్యం లేదు

దినమంతయూ సర్వ సాధారణముగా అశుభము

ఉదయము ప్రయాణములకు. ఉద్యోగ ప్రయత్నములకూ స్కెల్యులేషన్‌కూ క్రీడారంగ సంబంధ విషయములకూ, వ్యాపారసంబంధ విషయములకూ, గృహ నిర్మాణమందు మార్పులకూ శుభముకాదు

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలుచేయుటకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్కెల్యులేషన్‌కూ, బహిరంగ సభలకూ శుభముకాదు

వ్యాపార రంగం:- వెండి బంగారములు, స్టాకులు షేరు ధర తగ్గును కూనెలు, మానెగింజలు, ప్రతి జనవారా, యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

గురువారం, 15 జూలై 1971

ఆద్యంతాలు లేని ఆతిథ్య సమస్య

మన రాష్ట్రంలో కూడా తూర్పు బెంగాల్ కాందిశీకులకు వసతి కల్పించాలని కేంద్రప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది:- రాష్ట్ర ప్రభుత్వం యిరుకులో పడిందని భావించడం సత్యదూరంకాదు:- ఐనా కొంతభారాన్ని స్వీకరించాలి:. అనగా ప్రత్యక్షభారం:- పరోక్షంగా దేశం యావత్తూ అతిథుల సత్కారం ఖర్చులను భరిస్తున్నది.

తగుపాటి సంఖ్యలో కాందిశీకులు ఇక్కడకు వస్తారనిమొదట వార్తలు వెలువడ్డాయి:- వార్తలు పూర్తిగా యథార్థం కాదని ఢిల్లీ వర్గాలవారు విశదీకరించారు;- నాటినుండి నేటివరకూ పత్రికలలో ఆప్రస్తావన రాలేదు; మొన్న విలేకరులతో మాటాడుతూ రాష్ట్ర కార్మికశాఖమంత్రి శ్రీ జి సంజీవరెడ్డిగారు ఆ సమస్యపై కొన్ని వివరాలందచేశారు,

కాందిశీకుల వ్యవహారాల పరిశీలనకు ప్రత్యేకం ఒక డైరక్టరేటును రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు:- కేంద్రం లక్షల సంఖ్యలో మాటాడుతున్నది:- రాష్ట్రప్రభుత్వం వేలసంఖ్యలో ఆలోచిస్తున్నది:- ఇంకొకరకం కాందిశీకులు ఇదివరకేవచ్చిఇక్కడ శాశ్వతంగా స్థిరపడ్డారట:- శ్రీలంక ప్రభుత్వం తరిమివేసిన భారతీయ సంతతి నిరాశ్రయులలో 10 వేల మందికి రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ నదుపాయాలు కల్పించిందట;- ఐదువందల తెలుగుకుటుంబాలకుసైతం సాయం చేసిందట.

ఇంకా ఎందరిని ఆదరించాలి:- వసరలుంటే. ఎందరువచ్చినా అందరికి స్వాగతం చెప్పడానికి అభ్యంతరంలేదు:- హాయిగాఆహ్వానించవచ్చును;- మనకూ సందడిగా ఉంటుంది:- కాని స్తోమత లోపించిన ఔదార్యం తలకు మించిన భారంగా పరిణమిస్తుంది:- అంచేత, కేంద్రం యిక్కడకు తరలించే తూర్పుబెంగాల్ నిర్వాసితుల సంఖ్య 50వేలు మించరాదని రాష్ట్రప్రభుత్వం భావిస్తున్నది;- అదొక అంచనా;- మంత్రివర్గ సమావేశంలో సమస్యను చర్చిస్తారని సంజీవరెడ్డిగారన్నారు.

ఎందరు వేంచేసినా, సంఖ్యా విభేదం మినహా గుణాత్మక వ్యత్యాసం ఉండదు;- వాళ్లు సృష్టించే సమస్యల భారంరెండుటన్నులైనా, ఐదుటన్నులైనా. శిరోవేదన తూకం మారదు.

నిర్వాసితులను కేంద్రం యిక్కడకు తరలిస్తున్నదంటే. వాళ్లు స్వదేశానికి తిరిగివెళ్లే అవకాశం ఇప్పట్లో రాదని కేంద్రం అంగీకరించినట్లే, కదా:- శిబిరాల నిర్వహణకు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక డైరక్టరేటును ఏర్పాటు చేస్తున్నదంటే రాబోయేఅతిథులు కొంతకాలంపాటు ఇక్కడ నివసిస్తారని అర్థం:- త్వరగా కదిలే సూచనలు లేవు;- భావి పరిణామాలు ఎలాగుంటాయో ప్రస్తుతం ఎవరికీ తెలియదు.

డైరక్టరేటు ఖర్చులను కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు చెరిసగం భరిస్తాయన్నారు సంజీవరెడ్డిగారు;- అదొక ముఖ్యసమస్య కాదు;- అన్ని ఖర్చులనూ దేశం భరిస్తున్నది:- వద్దు పుస్తకాలలో జమా ఖర్చులు ఎలా వ్రాసినా ఒకటే.

కాందిశీకుల భారంనుండి దేశానికివిమోచనం కావాలి:- వాళ్లను వదిలించుకోవాలి:- అదీనేటి జాతీయ సమస్య;- మన బాధలు చాలవన్నట్లు, కాందిశీకులరూపంలో యాహ్యాఖాన్ మనకు సమర్పించిన కానుక జాతీయ ఆర్థిక రంగాన్ని అస్తవ్యస్తం చేస్తున్నది;- దేశం ఈశాన్యభాగంలో అరాచకాన్ని సృష్టిస్తున్నది.

పరిస్థితులు ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయని శ్రీమతి ఇందిరాగాంధీగారికి తెలుసును:- నిస్సహాయస్థితిలో. అటూయిటూ పరికించి చూస్తున్నారు:- సరియైన పాలసీకోసం తీవ్రంగా అన్వేషిస్తున్నారు:- ఇంతవరకూ అన్ని పాలసీలూ పూర్తిగా విఫలమైనాయి:- విషాదసమస్య ఇంకా ముదురు పాకానపడి, ఆందోళన ఎక్కువ చేస్తున్నది.

దేశంలో పత్రికలనిండా అవే వార్తలు:- ఆకాశవాణిలో దివారాత్రాలు ఒకటే ఘోష:- ప్రతిపక్ష పార్టీలవారు అమెరికా దౌత్యకార్యాలయాల ఎదుటనిరసన ప్రదర్శనలతోకాలక్షేపం చేస్తున్నారు:- సమస్య పరిష్కారానికి ప్రముఖులు చిత్రవిచిత్ర సూచనలందిస్తున్నారు:- పార్లమెంటు సభ్యులు ముగ్గురు నిన్న ఒక ఉమ్మడి ప్రకటనచేస్తూ, అమెరికా రేవులనుండి కరాచీకి ఆయుధాలు మోసుకు వస్తున్న నౌకలను మార్గమధ్యంలో అటకాయించాలన్నారు:- కేంద్ర ప్రభుత్వం అటకాయించాలట:- చక్కని సూచన;- కాని, ఆచరణ సాధ్యమని సభ్యులు నిజంగా విశ్వసిస్తున్నారా:- అంతర్జాతీయ సముద్ర జలాలమీద యుద్ధానికి మన నౌకాదళం తరలి వెళ్లాలి.

పశ్చిమబెంగాల్‌కు కూతవేటు దూరంలోఉన్న బాంగ్లాదేశ్ ముక్తిఫౌజ్‌కు సహాయం చెయ్యలేని స్థితిలోఉన్నాము:- ప్రవాసంలో ఉన్న స్వతంత్ర బాంగ్లా ప్రభుత్వానికి అధికారికపరిగణన సాధ్యం కాదని ప్రధాని స్పష్టం చేశారు:- మన పరిస్థితి అంత నిస్సహాయంగా ఉంది:- అంతరాతీయ సముద్రజలాలమీది పాకిస్తాన్, అమెరికా దేశాల నౌకలను అటకాయించాలనడం హాస్యాస్పదం కాదా:

ఢాకాలో చెరసాల నిర్బంధితులవలె జీవిస్తున్న మన దౌత్య సిబ్బందిని యింతవరకూ స్వదేశానికి రప్పించడానికి కేంద్ర ప్రయత్నాలన్నీ విఫలమైనాయి:- యాహ్యానియంత వరమ క్రూరంగా ప్రవర్తిస్తూ, విదేశాల మధ్యవర్తిత్వాన్ని నేర్పుగా ధిక్కరిస్తున్నాడు;- మన దౌత్యసిబ్బంది ఢాకాలో నానా అవస్థలూ పడుతున్నారు:- వాళ్లను వెనక్కు రప్పించగలిగితే చాలును, కేంద్ర ప్రభుత్వం మహోన్నత విజయాన్ని సాధించినట్లు పరిగణించాలి; అమెరికా ఆయుధాల నౌకలను అటకాయించేటంతటి ప్రతిభఅక్కర్లేదు;- పరిమిత ప్రజ్ఞతో సంతోషపడాలి.

మన దౌత్య సిబ్బందిని ఢాకాలో బందించి విడుదల చేయకుండా తిప్పలు పెడుతున్న యాహ్యానియంత మొన్నవొక వింత ప్రకటన చేశాడు:- కిర్కోటకుల గడుసుతనానికి అది పరాకాష్ఠ:- బాంగ్లా సమస్యను మన ప్రధానితో చర్చించడానికి ఆయనకు ఎటువంటి అభ్యంతరమూలేదట:- ఎక్కడైనాసరే. ఎప్పుడైనాసరే, తనకు అంగీకారమేనట:- చిన్న వివరణ:- ఆ యన స్వయంగా ప్రకటించలేదు:- కెనడా పార్లమెంటరీ ప్రతినిధి వర్గంలో ఒక సభ్యుడు తెలియచేశారు:- సంభాషణలో యాహ్యాఖాన్ తనతో అలా చెప్పినట్లు కెనడా ప్రతినిధి ప్రకటించారు.

మన ప్రధానితో చర్చనీయాంశాలు ఏమున్నాయి:- మన సమస్య ఒక్కటే:- కాందిశీకులందరూ స్వదేశానికి తరలివెళ్లాలి;- ఆ పరిస్థితులు యిప్పట్లోరావు;- తూర్పుబెంగాల్‌లో యాహ్యా నియంత సేనలు కొనసాగించిన, యింకా కొనసాగిస్తున్న విధ్వంసకాండ బీభత్సాన్ని ప్రపంచ బ్యాంక్ ప్రతినిధి శ్రీ పీటర్ కార్గిల్ తన నివేదికలో స్పష్టంగా వర్ణించారు.- రెండవ ప్రపంచయుద్ధంలో జర్మనీ పట్టణాలపై వర్షించిన బాంబులుసైతం ఇంతటి సర్వనాశనాన్ని కలిగించలేదట:- బాంగ్లాదేశ్‌లో విషాద దృశ్యాలనుచూసే, జపాన్‌లో అణుబాంబుల ప్రళయానికి గురయైన హిరోషిమా. నాగాసాకీ పట్టణాల దృశ్యాలు స్ఫురణకు వచ్చాయట:- మొత్తం తూర్పుపాకిస్తాన్‌ను పాక్ రాక్షస సేనలు ఒక ఎడారిగా మార్చివేశాయి

చర్చలకు మిగిలిందేమిటి?

అమెరికా, చైనా దేశాల పరిపాలకులు యాహ్యా నియంతకు యింకా మారణాయుధాలందిస్తున్నారు:- సోవియెట్ రష్యా పరిపాలకులు మాటలలో మనల్ని సమర్థిస్తున్నారుగాని. హత్యాకాండ నివారించడానికి ముందుకు రావడంలేదు;- రెండు అగ్రరాజ్యాలు మనకు వ్యతిరేకం:- మూడవరాజ్యం రష్యానుండి ఇంతవరకూ మనకు లభించిన సహాయం కేవలం సానుభూతి మాత్రమే:- కేంద్రం అనుసరిస్తున్న వైదేశిక విధానంలో తీవ్రమైన మార్పులు వస్తేగాని కాందిశీకులనుండి దేశానికి విమోచనం రాదు.

అమెరికా, చైనా దేశాల పరిపాలకులు యాహ్యా నియంతకు యింకా మారణాయుధాలందిస్తున్నారు:- సోవియెట్ రష్యా పరిపాలకులు మాటలలో మనల్ని సమర్థిస్తున్నారుగాని. హత్యాకాండ నివారించడానికి ముందుకు రావడంలేదు;- రెండు అగ్రరాజ్యాలు మనకు వ్యతిరేకం:- మూడవరాజ్యం రష్యానుండి ఇంతవరకూ మనకు లభించిన సహాయం కేవలం సానుభూతి మాత్రమే:- కేంద్రం అనుసరిస్తున్న వైదేశిక విధానంలో తీవ్రమైన మార్పులు వస్తేగాని కాందిశీకులనుండి దేశానికి విమోచనం రాదు.

నర్సాపూర్ నగరపాలికలో అభివృద్ధి పనులకై నిధులు మంజూరు

నర్సాపూర్, జూలై 14

నర్సాపూర్ జిల్లా నర్సాపూర్ పంచాయతీ సమితి సర్వసభ్యసమావేశం ఇటీవలసమితి అధ్యక్షుడు శ్రీ బి రామ్‌కిషన్‌రావు అధ్యక్షతన జరిగింది

సమితి సాధారణనిధులనుండి 10 వేల రూపాయల విలువైన వ్యవసాయ పరికరాలు కొనుగోలు చేయడానికై సమావేశం మంజూరుచేసింది ఈ పరికరాలను లాభనష్టాలు లేకుండా వ్యవసాయదారులకు అమ్మకం చేస్తారు

దున్నుట తయారు కేంద్రం ప్రారంభించడానికి సమితి సాధారణనిధుల నుండి 14 8 రూపాయలు మంజూరు చేసారు

లోగడ వ్యవసాయచక్కుండా మిగిలిపోయిన లక్షరూపాయల మొత్తంనుండి సమితిలో మంచినీటి సరఫరావసతికం పాఠశాల భవననిర్మాణం, రహదార్లు, హరిజన ప్రాంతాభివృద్ధి మొదలైన పనులనుచేపట్టేందుకు అత్యవసరంగా పూరి చేయడానికై 50 వేలరూపాయలు కేటాయించారు.

నియమితకాలంలో ఈ అభివృద్ధి పనులు పూరి కాగానే మిగతా 50 వేల మొత్తాన్ని విడుదలచేస్తారు.

పాక్ సైనిక దళాలపై ముక్తిఫౌజ్ దాడులు

గత నాలుగైదు రోజులలో అనేకమంది పాక్ సైనికుల వధ

అగర్తలా జూలై 14 (పి.టి.ఐ)

గత నాలుగైదురోజులుగా ముక్తి ఫౌజ్ గెరిల్లాలు బంగ్లాదేశ్‌లో అనేకమైనదాడులు జరిపి పాక్ సైన్యాలకు విపరీతమైన నష్టాలను కలుగజేశారు

జూలై 12వతేదీ రాత్రి కొమిల్లా విభాగంలోని నబ్రందీ, మందోభా ప్రాంతాలలో ముక్తిఫౌజ్ గెరిల్లాలో తి వమరణకు పూనుకొని పాకిస్తానీ అరిలర్‌ద లరెండు వేవునుండి చేసినదాడిని త్రిప్పికొట్టి శత్రువును పారద్రోలారని, సరిహద్దుల బయటనుండి ఆలస్యంగా అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది

నిన్న ఉదయం ఈ ప్రాంతంలోనే కమాండోలను అణచివెయ్యడానికి పాక్ సైనికులు చేసిన మరో ప్రయత్నాన్ని ముక్తి ఫౌజ్‌వీరులు విఫలంచేశారు ఈ రెండు రోజుల పోరాటంలోనూ అనేకమంది పాక్‌సైనికులు మరణించారు. అయితే చనిపోయినవారి సంఖ్య దృవపడలేదు

ఈ విభాగంలోనే దేబీపూర్ వద్దనున్న పాకిస్తాన్ సైనికదళంపీద ముక్తిఫౌజ్ సైనికులు దాడిచేసి పన్నెండుగురు సైనికులను జూలై 12వ తేదీనహతమార్చారు నబ్రందీ-సయాహవర్ వద్ద అంతకు ముందు రోజున జరిగిన మరో సంఘర్షణలో ముక్తిఫౌజు సైనికులు జరిపిన ఆకస్మిక దాడిలో 60 మంది పాక్ సైనికులు మరణించారు

నబ్రందీ నబ్ సెక్టర్‌లో ముక్తి ఫౌజ్ గెరిలాలు భారీమోర్చారులతో దాడి జరిపి 80మంది శత్రుసైనికులను హతమార్చడంతోబాటు అనేకబంకరనుకూడా నాశనం చేశారు ఈ సంఘటన జూలై 10న జరిగినది

పాకిస్తాన్ సైనికులకు చెందిన ఒక స్టీరు నౌక కింద గెరిలాలు అమర్చిన మందుగుండు మైన్ పేలినందు వల్ల అందులో ప్రయాణం చేస్తున్న ఒక మేజరు మరో ఎడుగురు సైనికాధికారులు మరణించారు ఈ నౌకలో నుండి 63 రైఫిల్సను ఒక వైర్‌లెస్ సెట్‌ను, ఒక మిషనగనను ముక్తిఫౌజ్ గెరిల్లాలు స్వాధీనం చేసుకున్నారు

జూలై 12 న నౌపడావద్ద జరిగిన సంఘర్షణలోముక్తిఫౌజ్ సైనికులు తొమ్మండుగురు పాకిస్తాన్ సైనికులను హతమార్చారు ఈ ప్రాంతంలో సంకుల సమరం ఇంతకొనసాగుతున్నది

జూలై 11 న ముక్తిఫౌజ్ సైనికులు కొమిల్లా విభాగంలోని చొదంగామ్‌వద్ద వంతెనను కూల్చివేశారు చేటిమానాబట్టల వద్దనున్న మరో రెండు రైల్వే వంతెనలను కూడా ముక్తిఫౌజ్ గెరిల్లాలు కూల్చి పారేశారు చేదంగామ్ వంతెన సమీపాన ఉండిన ఒక సైనికజీపు కూడా దగ్ధమైపోయినది జీపులో 29 మంది ప్రయాణం చేస్తున్నారు వారందరూ మరణించారు

ఢాకావద్ద ఒక ఆయుధ గారంమీద ముక్తిఫౌజ్ సైనికులు దాడిజరిపి దానికి భారీ నష్టం చేకూర్చారు ఇదే విభాగంలోని సబీనగర్‌వద్ద జూలై 11 న ఎడుగురు పాక్ సైనికులను, వరొక సైనికసహా దారుగా వీరు హతమార్చారు

అదేరోజున సిల్హెట్ జిల్లాలోనిసయవడా సైనికస్థావరంమీద భారీ శతఘ్నులతో దాడిజరిపి లిబరేషన్ కమాండోలు ఏడుగురు సైనికులను హతమార్చారు మరోఏడుగురు గాయపడారు

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రభుత్వోద్యోగుల సహాయనిరాకరణ

న్యూఢిల్లీ, జూలై 14 (యు ఎన్ ఐ)

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రభుత్వోద్యోగులు సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించినట్లు పాకిస్తాన్‌అబ్జర్వేటరీ ప్రెస్‌వార్తా సంస్థ ప్రకటించినది

విధాన పరిషత్తు సమావేశాలు జరుగుతున్న అసెంబ్లీహాలుముందు ఎవి వేళలలో ఉద్యోగులు ఈరేగింపుజరిపి ప్రదర్శనలు చేస్తున్నారు

నాన్ గెజిటెడ్ ప్రభుత్వోద్యోగుల డిమాండను చర్చించడానికి శ్రీ గులామ్ హైదర్ వంశాబ్ ప్రత్యేక పెట్టిన బాయిదా తీర్మానాన్ని సభాధ్యక్షుడు త్రోసివుచ్చగా ఆయన సభనుండి వాకౌట్ చేశారు

పాక్ ఆక్రమిత కాశ్మీర్ చరిత్రలో సభనుండి వాకౌట్ జరిగడం ఇదే మొదటిసారి

తూర్పుబెంగాల్‌తో రాజకీయపరిష్కారం

పాక్ ప్రభుత్వానికి అమెరికా విదేశాంగశాఖ సలహా ఇచ్చినట్లు ప్రకటన

వాషింగ్టన్ జూలై 14 (రాయిటర్)

సంబంధించిన వర్గాల వారందరికీ సంతృప్తికలిగేవిధంగా తూర్పుబెంగాల్‌తో రాజకీయ ఒప్పందాన్ని కుదుర్చుకొనవలసినదిగా పాకిస్తాన్ ప్రభుత్వానికి అమెరికా కోరినట్లు నిన్న అమెరికా విదేశాంగశాఖ ప్రకటించినది

పాకిస్తాన్ ప్రభుత్వ ఉన్నతాధికారులతో ఈ విషయమై అనేక ఉన్నత స్థాయి చర్చలను జరిపినట్లు విదేశాంగశాఖ అధికారి ఒకరు ప్రకటించారు

అయితే శాంతి స్థాపనకు అమెరికా ప్రత్యేక ప్రతిపాదన ఏదీ చేయలేదని, బయటివారి ప్రతిపాదనలవల్ల ప్రయోజనం ఉండదని అమెరికా భావిస్తున్నదని విదేశాంగశాఖ అధికారి అన్నారు

పాకిస్తాన్ ప్రభుత్వంతూర్పుబెంగాల్‌ను విభజించేసినదనీ, శిబిరం ఒక సంవత్సరం దాకా శాంతియుత పరిస్థితులు కొనసాగితేతప్ప ఎలాంటి నూతన విదేశీ సహాయాన్ని వినియోగించడం సాధ్యపడదని ప్రపంచ బ్యాంకు సమర్పించిన నివేదికను అమెరికాప్రభుత్వంపరిశీలిస్తున్నది

ప్రపంచ బ్యాంకు నివేదిక వాస్తవికతకు రహస్యంగా అందినది.

నివేదికపై వ్యాఖ్యానించడానికి విదేశాంగశాఖ నిరాకరించినది

తూర్పు పాకిస్తాన్‌లో ఆకలిచావులను నిరోధించడానికి పెద్దఎత్తున ఆహారాన్ని సరఫరా చెయ్యాలని ప్రపంచబ్యాంకు నివేదిక సిఫార్సు చేసినది

అయితే ఈసంవత్సరం పాకిస్తాన్‌కు 118 మిలియన్ల డాలర్ల ఆర్థికసహాయాన్ని అమోదించవలసినదిగా అమెరికా ప్రభుత్వం కాంగ్రెస్‌కు చేసిన విజ్ఞాపనను ఉపసంహరించుకున్నే ప్రతిపాదనలేదని విదేశాంగశాఖ ప్రతినిధి స్పష్టం చేశారు

ఆకలి చావుల ప్రమాదం: ఎడ్వర్డ్ కెన్నెడీ ప్రకటన

తక్షణం అత్యవసర చర్యలు తీసుకొనకపోయినట్లయితే తూర్పు పాకిస్తాన్‌లో లక్షలాది మంది అమాయక ప్రజలు ఆకలి చావులకు గురికాగలరని సెనెటర్ ఎడ్వర్డ్ కెన్నెడీ హెచ్చరించారు

'అనేక ప్రాంతాలలో ఆగస్టు ఒకటవ తేదీ చివరితేదీ' కాగలదని ఆయన అన్నారు.

మొదట తుఫాను తాకిడికి ఆ తరువాత అంతర్యుద్ధం తాకిడికి గురైన తూర్పు పాకిస్తాన్‌కు ఇస్తున్న ప్రాధాన్యతలోపం విషయమై అంతర్జాతీయాభివృద్ధి సంస్థ అధికారులు తయారుచేసిన నివేదికలో వివరించినట్లు ఆయన అన్నారు

ఉభయ సోషలిస్టుపార్టీల విలీనీకరణపై పి.ఎస్.పి. నాయకులకు అభినందన

ఎస్. ఎస్ పి. నాయకుడు రాజనారాయణ్ ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 14

ప్రజాసోషలిస్టు పార్టీల విలీనీకరణలో ఇక అడ్డంకులేవీ లేవని 60 శాతంవరకు ఎస్ ఎస్ పి మూలవిధానాలను అంగీకరించి సోషలిస్టు శక్తులు ఐక్యతకై తాగబద్ధిని ప్రదర్శించిన ప్రజాసోషలిస్టు పార్టీ నాయకులను తాను అభినందిస్తున్నా ఎస్ ఎస్ పి నాయకుడు శ్రీ రాజనారాయణ్ నేడు పత్రికటించారు.

రాజనారాయణ్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

పడం సాధ్యం కాదు

2 హిందూ ముస్లింలు జన్మతః శత్రువులకారు, ముస్లిం యాహ్యాఖాన్ ముస్లిం ముజిబుర్ రహమాన్‌ను చిత్రహింస చెయ్యగలరు

3 మాతృభాష తప్ప మరో భాషను బలవంతంగా రుద్దడం అనంభవం

బంగ్లాదేశ్ మాన్యతాదోష సమ్మేళన్ అనేది పార్టీరహిత ఉద్యమమని, అన్ని రాజకీయ పార్టీల వారు ఇందులో పాల్గొనాలని ఆయన అభ్యర్థించారు

అధికార కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేవరాజ్ అర్స్‌కూడా తాను కలుసుకొన్నానని ఢిల్లీకి వచ్చిన తర్వాత మాట్లాడతామన్నారని. వ్యక్తిగతంగా బంగ్లాదేశ్ గుర్తింపునకు శ్రీనంజీవయ్య సముఖంగా ఉన్నారని శ్రీ రాజనారాయణ్ అన్నారు

బంగ్లాదేశ్ వజలవల్ల ఐక్యరాజ్య సమితి వైఫల్యాన్ని ఆయన విమర్శిస్తూ లీగ్ ఆఫ్ నేషన్స్‌కు పట్టినగతే సమితికి కూడా పట్టగలదని శపించారు

తూర్పు-పశ్చిమ పాకిస్తాన్‌ల మధ్య సర్వత్ర తీవ్రతరమై పశ్చిమ పాకిస్తాన్ కబంధ హస్తాలనుండి విముక్తం కావడానికి తూర్పు పాకిస్తాన్ ప్రజలు పోరాడగలరనీ, అప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగితే తటస్థంగా ఉండగలదని ఆ సందర్భంలో భారతదేశ ప్రజలు" తూర్పుపాకిస్తాన్‌కు అండదండగా నిలబడితీరాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తూర్పుపాక్ ప్రజలవక్షాన ప్రభుత్వం కూడా పోరాడేటు చెయ్యాలని 1948లోనే డాక్టర్ లోహియారాసిన ఒకవ్యాసంనుండి కొన్ని భాగాలను శ్రీ రాజనారాయణ ఈ సందర్భంగా ఉటంకించారు

లోక్ సభలో మైసూర్ సభ్యుని ప్రసంగంపట్ల స్పీకర్ ఆక్షేపణ

మద్రాసు, జూలై 14 (యు ఎన్ ఐ)

కావేరీ జలాల వివాదంపై ఈవెలికి శివ తీర్మానాన్ని విధానసభ ఆమోదించిన తీర్మానాన్ని గూర్చి నిన్నటి లోక్ సభలో ఎగతాళి ప్రసంగం జరిగిందని రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ ఎమ్ కరుణానిధి ప్రకటించడంపై విధానసభ స్పీకర్ శ్రీ కె ఎ మజ్జైఅలగన్ తీర్పుచెబుతూ నిన్న లోక్‌సభలో మైసూరుకు చెందిన అధికార కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్ శివప్ప తన ప్రసంగంలో తమిళనాడు విధాన సభను కించపరచారనీ ఈ విషయాన్ని లోక్‌సభ స్పీకర్‌కు తెలియజేసానని అన్నారు

తమిళనాడు ప్రభుత్వం ఈవిషయంలో ఎందుకింత గలాటా హల్లా చేస్తున్నది అనియూ శ్రీ శివప్ప లోక్‌సభలో ప్రసంగించారని శ్రీ కరుణానిధి విధానసభలో తెలియజేయటంపై స్పీకర్ పైవిషయం చెప్పారు.

శ్రీ శివప్ప వైఖరులు తమప్రసంగంలో ఉపయోగించారని నిరూపించటానికి తన వద్ద ఉన్నదని లోక్‌సభ ప్రసంగాల పూర్తి పాఠం ఉన్నదని ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ప్రకటించడంపై విధానసభ స్పీకర్ శ్రీ కె ఎ మజ్జైఅలగన్ తీర్పుచెబుతూ నిన్న లోక్‌సభలో మైసూరుకు చెందిన అధికార కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్ శివప్ప తన ప్రసంగంలో తమిళనాడు విధాన సభను కించపరచారనీ ఈ విషయాన్ని లోక్‌సభ స్పీకర్‌కు తెలియజేసానని అన్నారు

తమిళనాడు ప్రభుత్వం ఈవిషయంలో ఎందుకింత గలాటా హల్లా చేస్తున్నది అనియూ శ్రీ శివప్ప లోక్‌సభలో ప్రసంగించారని శ్రీ కరుణానిధి విధానసభలో ప్రతిపక్ష సభ్యులు మూడు సావధాన తీర్మానాలను చర్చకు ప్రవేశపెట్టిన సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి, స్పీకరు శ్రీ మజ్జై అలగన్‌లపై విషయాలు చెప్పాల్సి వచ్చింది

ప్రతిపక్ష సభ్యుల సావధాన తీర్మానాలను స్పీకరు త్రోసివుచ్చారు

సూర్యాపేట జైలునుండి పరారైన ఖైదీల అరెస్టు

(ఆంధ్రభూమి విలేకరి)

సూర్యాపేట జూలై 14

గతనెల 14 వ తేదిన సూర్యాపేట జైలునుండి తప్పించుకొని పరారైన ముగ్గురు ఖైదీలను సూర్యాపురం మాజీ సర్పంచ నకులాల సెటిల్‌మెంటులో అరెస్టు చేసారు

ఏనుపాదమ, ఎడుకల దేవదాసు మురహరి, గంగయ్య అను ముగురు ఖైదీలు జైలు కిటికి ఊచల విరగగొట్టి బయటపడినారు

ఎలగుపల్లి గ్రామంలో ఒక చోరీ కేసులో దేవదాసు, మురహరి ఇరువురు నిందితులు వీరిపై కేసు విచారణ సాగుతున్నది సూర్యాపేటలో ఒక ఉపాధ్యాయుని ఇంటిలో జరిగిన చోరీసందర్భంలో ఎనుపాదమ, గంగయ్య జైలుశిక్ష అనుభవిస్తున్నారు

పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ గోపాలకృష్ణమూర్తి సబ్‌ఇన్‌స్పెక్టర్లు వి. కృష్ణారావు ఏనుద్దీన్ మొదలైన సిబ్బంది సూర్యాపురం సెటిల్‌మెంటులో నిందితులను నిర్బంధించారు.

ఉపాకర్మ నిర్ణయము

అర్యా,

ది. 18 జూలై 1971 నాటి ఆంధ్రభూమి దినపత్రికలో శ్రీ కె అనంతపాటి తాయగారి లేఖను చూచినాను

భాద్రపద పౌర్ణమినాడు శుక్రమౌఢ్య దోష పరిహారమునకు శాంతి చేసికొని అందరు ఉపాకర్మ చేసుకొనవలయును దీనికి "వార్షికం సంప్రచక్షతే" "కర్మకర్తనే దివాకరే" అను వాక్యములను ప్రమాణముగా స్వీకరించుటవలన వర్షఋతువులో నే ఉపాకర్మ చేయవలయునని కర్కాటక రాశిలో సూర్యుడున్నప్పుడే ఉపాకర్మచేయవలయునని ప్రమాణములండుట వలన గ్రీష్మఋతువులో ఆషాఢపౌర్ణమి యందు ఉపాకర్మ చేయుట సమంజసము కాదని శ్రావణపౌర్ణమి గ్రహణదోష దుష్టమగుటచే భాద్రపద పౌర్ణమినాడు శుక్రమౌఢ్యమునకు శాంతిచేసికొని ఉపాకర్మను అందరు ఆచరించవలయునని శ్రీ శ్రీ శృంగేరి గురుచరణు యొక్క ఆజ్ఞయున్నది ఇది ధర్మ సంకటానికి తోచుచున్నది

కేరళ సుబ్రహ్మణ్యశాస్త్రి

ప్రిన్సిపాల్

మున్నాలాల్ సంస్కృత కళాశాల

సికింద్రాబాదు.

* * *

మెదక్‌లో డిగ్రీ కళాశాల ఆవశ్యకత

అర్యా

మెదక్ పట్టణంలో జూనియర్ కాలేజీ ఉన్నది ఇంటర్‌వరకు మల్టిపర్పస్ వరకు ఉన్నది ప్రస్తుతం ఈపట్టణంలో ఐదు వందలకుపైగా జూనియర్ కాలేజి విద్యార్థులు చదువుకొంటున్నారు ఈ కాలేజీలో చుట్టుపక్కల గ్రామాలనుండి ఎంతో మంది విద్యార్థులు చదువుకొనే నిమిత్తం ప్రతిసంవత్సరం వస్తుంటారు ఇక్కడ డిగ్రీ కళాశాల లేనందున విద్యార్థులకు ఎంతో ఇబ్బందిగా ఉన్నది.

మెదక్ పట్టణంలో చదివే పేద విద్యార్థుల ఇబ్బందిని గుర్తించి ఇక్కడ డిగ్రీ కళాశాలను ఏర్పాటుచేసి విద్యార్థుల విద్యాభ్యాసమునకు తోడ్పడాలని విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

బి ఎల్లయ్య

తదితరులు

నార్సింగి

* * *

యాదగిరి గుట్టలోని ఆసుపత్రి దుస్థితి

అర్యా,

యాదగిరిగుట్ట గ్రామం కనీసము 10 వేలమంది జనాభా వతనిత్యము వచ్చిపోయే యాత్రికులతో ఈగ్రామం సందడిగా ఉంటుంది ఇక్కడ ఉన్న వైద్యశాఖ ఆసుపత్రి గ్రామస్థులు, యాత్రికులకు సమర్థవంతంగా ఉండుటలేదు వరికనిక పాంతాలలోని దాదాపు ఇరవైగ్రామాలకు యాదగిరిగుట్ట అనువైన స్థలంగా ఉంటున్నది ప్రతినిత్యమూ దాదాపు 8, 10మైళ్ల దూరమునుండి వచ్చిరోగులు ఇక్కడ తగిన చికిత్స పొందలేకపోతున్నారు.

శ్రీలక్ష్మీపురం ఈ ఆసుపత్రికి చికిత్సకై వస్తారు వీరికి ప్రత్యేకముగా లేడీడాక్టర్ అంటూ ఇక్కడ లేనందున తగిన చికిత్సకై హైదరాబాద్ వెళ్ళవలసివస్తున్నది ఈ ఆసుపత్రిలో తగినన్నిమందులకూడా లేవని తలుస్తున్నది

ఈ ఆసుపత్రి విషయంలో పై అధికారులు తగిన చర్యలు తీసుకొని ఒక లేడీ డాక్టర్‌తోపాటు మిగతా సిబ్బందినికూడా ఏర్పాటుచేసి యాత్రికులకు గ్రామస్థులకు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేయుచున్నాము.

ఎస్ నరేష్

వి. మనోహర్

యాదగిరిగుట్ట

* * *

టి. ఎస్. ఎల్. సి. పరీక్ష ఫలితాలకై విజ్ఞప్తి

అర్యా

టి ఎస్ ఎస్ సి పరీక్షలు మూడు నెలల క్రితం జరిగాయి పరీక్షా ఫలితములు మాత్రం ఇంతవరకు ప్రకటించలేదు,

పరీక్షాధికారులు ఈవిషయమును దృష్టియందుంచుకొని త్వరలో పరీక్షాఫలితములను ప్రకటించాలని మనవి చేయుచున్నాము,

ఎస్. లక్ష్మయ్య

దేవరయాంజాల

* * *

శంకరంపేట గ్రామం

150 సంవత్సరాలు

మీ దాంపత్య జీవితం ఆనందదాయకంగా వున్నదా? లేక పెళ్ళి వల్ల అనుభవం గల డా॥ మలిక్ స్పెషలిస్టు సంస్థతో సంప్రదించండి. లోపానికి లోపానికి సరైన లోపానికి చికిత్స చేయబడును 150 సంవత్సరాలనుండి పద్మమనేది జారి ఇంట వంశపారంపర్యముగా వచ్చుచున్నదని మరువకుడి. ఆయనను మీరు సంప్రతించి తమ జీవితమునుకూడ తిరిగి జయించి పొందండి మీ దాంపత్య జీవితాన్ని ఎందుకు నిరుత్సాహపడుచున్నారు? ఈ దుఃఖకరమైన జీవితాన్ని ఎందుకు.

పోస్టు గాడ్యుయేట్ సెంటర్ ఖమ్మంలో ఏర్పాటుకై విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేకరి)

కొత్తగూడెం, జూలై 14

ఖమ్మంజిల్లా వెనుకబడిన తరగతుల సంఘం, జిల్లా వెనుకబడిన తరగతుల విద్యార్థుల సంఘం సర్వసభ్యసమావేశము ఆదివారంనాడు ఖమ్మం పట్టణ పరిషత్ సంఘం హాలులో జరిగినది. ఈ సమావేశమునకు జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ బి. సోమయ్య ముదిరాజ్ అధ్యక్షత వహించారు.

ప్రస్తుతం ఖమ్మం పట్టణంలో యున్న కళాశాలను పోస్టు గ్రాడ్యుయేట్ సెంటరుగా మార్చాలని ఈ సమావేశం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది. పారిశ్రామిక పట్టణం కొత్తగూడెంలో ఇంజనీరింగ్ కళాశాలను నెలకొల్పాలని కోరుతూ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించడం ద్వారా విజ్ఞప్తి చేసినది.

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి ఉద్యోగ వసతి" పథకంవల్ల సమావేశం తన హర్షాన్ని ప్రకటించినది. ఈ పథకం అమలును తెలంగాణా ప్రాంతంలోని అన్ని గ్రామాలలోను పరిపాలనా చేయాలని ఈ సమావేశం కోరినది. ప్రస్తుతం విద్యార్థులకు పనున్న స్కాలర్‌షిప్పులు బాలికోద్దిమొత్తాలలోనే యున్నవి, కనుక కేంద్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్పులను కూడా తెలంగాణా ప్రాంతపు వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఇవ్వాలని సమావేశం విజ్ఞప్తి చేసినది.

తెలంగాణా ప్రాంతంలో గృహనిర్మాణ పథకాలను వెంటనే అమలు చేయాలని కూడా సమావేశం కోరింది. యిందుకుగాను గ్రామాల సాయిలో ఋణమును ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ సమావేశం తీర్మానం ఆమోదించినది. 56 రోజులుగా సమ్మెనుకొనసాగించిన ప్రభుత్వ ఉద్యోగులందరికీ సమ్మెకాలానికి వారికివారి జీతాలను వెంటనే యివ్వాలని కూడా ఈ సమావేశం కోరినది.

జిల్లా విద్యార్థి కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీ వి. రామచంద్రం వందన సమర్పణ చేశారు.

తిరుగుబాటుపై దర్యాప్తు కమిషన్ ఏర్పాటు చేస్తా హనన్ రాజు ఉత్తర్వు

రబాట్ జూలై 14 (రాయిటర్)

గతవారం విఫలమైన తిరుగుబాటు విషయమై దర్యాప్తు సాగించడానికి హనన్ రాజు ముగురు మంత్రులతో ఒక కమిషన్ ఏర్పాటు చేశారు.

తిరుగుబాటులో 9 మంది జనరల్స్‌తో పాటు 260 మంది మరణించారు.

నిన్న రాత్రి మంత్రివర్గ సమావేశం అనంతరం కమిషన్ ఏర్పాటుచేస్తూ రాజు ఉత్తర్వు జారీచేశారు.

తిరుగుబాటులో పాల్గొన్న సైనిక అధికారులఆస్తులను ప్రభుత్వం స్వాధీనపరచుకున్నది.

నిన్నటి మంత్రివర్గ సమావేశానికి రాజే అధ్యక్షత వహించారు. రాజుకు అనుకూలంగా పోరాడుతూ మరణించినవారి కుటుంబాలకు పెన్షన్, నష్టపరిహారం చెల్లించడానికి ఏర్పాటుచేసిన నిధి కలం ఈ ఆస్తులను ఉపయోగిస్తారు.

ప్రభుత్వ భద్రతా వ్యవహారాల కోర్టు ఒకటి ఏర్పాటుచేయడానికి చట్టం రూపొందించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. ముసాయిదాను పార్లమెంటు ఆమోదానికి పంపుతారు.

త్వరలో మద్రాసుకు సరాసరి బస్సులు

విజయవాడ, జూలై 14 (పి టి ఐ)

మద్రాసునుండి విజయవాడ కడప హైదరాబాద్‌కు సరాసరి బస్సులను ప్రవేశపెట్టాలని ఆంధ్రప్రదేశ్‌రోడు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ప్రతిపాదిస్తున్నది.

ఆర్ టి సి చైర్మన్ శ్రీ కమాలుద్దీన్ విలేకరులతో యీ విషయం చెప్పారు.

తమిళనాడు ప్రభుత్వంతో చర్చలకై ఆర్ టి. సి. అధికారులు మద్రాస్ వెళుతున్నట్లు ఆయన చెప్పారు.

హౌరాలో నక్సలైట్ యువకుడి హత్య

కలకత్తా జూలై 14 (యు.ఎన్.ఐ)

హౌరాజిల్లా, శిప్‌పూర్ పోలీసు స్టేషన్ పరిధిలో 18 సంవత్సరాల నక్సలైట్ యువకుడు మనీంద్ర అధికాలి మృతదేహాన్ని నేటి ఉదయం కనుగొన్నారు.

హౌరాజిల్లాలోని నక్సలైట్ ప్రాంతంలో ఈయన తీవ్రవాద కార్యకలాపాలు కొనసాగించారు.

పెక్కు తుపాకీ గాయాలతో ఉన్న ఈ మృతదేహాన్ని దలాల్‌పుకూర్ సమీపంలో కనుగొన్నారు.

ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు.

విగుత్నామ్‌పై నిక్సన్ త్వరలో ముఖ్యనిర్ణయం గెకొనే అవకాశం

లాస్‌ఏంజిలెస్ (కాలిఫోర్నియా) జూలై 14 (ఎ పి)

వియత్నామ్‌కు సంబంధించి, త్వరలో గెకొనవలసిన ప్రధాన సిరియా దృష్ట్యా ప్రెసిడెంట్ నిక్సన్ బడ్జెట్‌కు సంబంధించిన చర్చలను వాయిదావేసున్నట్లు తెలుస్తున్నది. వియత్నామ్ పరిణామాల దృష్ట్యా నిక్సన్ వాషింగ్టన్‌కు అనుకున్న కార్యక్రమం కంటె ముందేవెడతారని తెలుస్తున్నది.

జోర్డాన్‌లో ఘర్షణవల్ల పాలస్తీనా కాంగ్రెస్ సమావేశం ముగింపు

కైరో, జూలై 14 (రాయిటర్)

జోర్డాన్‌లో గెరిల్లాలు సైన్యం మధ్య కొత్తగా ఘర్షణలు ప్రారంభమైనాయని సమాచారం అందడంతో పాలస్తీనా నేషనల్ కాంగ్రెస్ (పార్లమెంటు)సమావేశాన్ని ఒకరోజు ముందుగానే నిన్న ముగించివేశారు. ఈ సమావేశం గత బుధవారం నాడు ప్రారంభమైనది.

పాలస్తీనా నేషనల్ కాంగ్రెస్ సభ్యులు కైరోనుండి బయలుదేరి వెళ్లారు. ఈ కాంగ్రెస్‌లో కలం మొత్తంసభ్యులసంఖ్య 155

మంచిర్యాలలో బస్సుడిపో ఏర్పాటుకు ఆర్.టి.సి. అధ్యక్షుని హామీ

మంచిర్యాల, జూలై 14

మంచిర్యాలలో ఒక బస్సు డిపోను అన్ని సౌకర్యాలుగల బస్సు షెండు నిర్మాణానికి ఆర్ టి సి త్వరలో చర్యలు ప్రారంభిస్తుందని ఆర్.టి సి చైర్మన్ శ్రీ కమాలుద్దీన్ హామీ ఇచ్చారు.

శ్రీ కమాలుద్దీన్ సోమవారంనాడు ఇక్కడ తనకూ, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి నరసారెడ్డికి స్థానిక మునిసిపాలిటీ చేసిన పౌర సన్మానానికి సమాధానమిస్తూ పై విధంగా హామీ ఇచ్చారు. ఈ సన్మానసభకు మంచిర్యాల మునిసిపాలిటీ చైర్మన్ శ్రీ నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. నర్సారెడ్డి తనకు ఆరిగిన సన్మానానికి సమాధానమిస్తూ పట్టణంలో వీధుల వరిపుష్టత, విద్యుత్ సౌకర్యాల సంఖ్య, మురికి పేటల నిర్మూలన ఇవి. మునిసిపాలిటీల మంచిబెడ్డలను నిర్ణయించే కొలబద్దలని చెప్పారు.

